క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని విద్యానగర్‌లో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మూడో వార్డులో నిర్వహించిన వైద్యశిబిరాన్ని చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. 150 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆస్పత్రి హెడ్ గుర్రం కిరణ్, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వార్డుపెద్దలు సత్యనారాయణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన సత్రంలో హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 300 మందికి వైద్యపరీక్షలు చేసి అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చీకోటి సంతోష్‌కుమార్, డాక్టర్ మనోహర్, సిద్ధంశెట్టి వేణు, కొత్తపల్లి శ్రీనివాస్, కటకం కిషన్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్లలో 'క' చిత్రయూనిట్ సందడి



సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని విమల్ థియేటర్‌లో 'క' మూవీ చిత్ర యూనిట్ ఆదివారం సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 'క' సినిమాను ఆదరించాలని ప్రజలు కోరారు. డైరెక్టర్లు మద్దెల సందీప్, సుజిత్, డీజీపీ మాసం సతీశ్ రెడ్డి, సినీ నటుడు కుర్రాడు తేజ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకకు అనుమతులివ్వాలి

సిరిసిల్లటౌన్: సిరిసిల్లతో పాటు, వేములవాడ పట్టణాల్లో ఇసుక అనుమతులు రెగ్యులర్‌గా ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. ఆదివారం పట్టణంలోని కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇసుక కొరతతో పనుల్లేక భవన నిర్మాణ రంగ కార్మిక కుటుంబాలకు ఉపాధి దొరకడం లేదన్నారు. కార్మిక నాయకుడు అజ్జ వేణు ఉన్నారు.

ఉచిత బస్‌పాసులు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్‌లో సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్‌పాస్‌లు ఆదివారం పంపిణీ చేసినట్లు బీజేపీ బీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచిత బస్‌పాస్‌లను సీనియర్ సిటిజన్లకు అందిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యాచరణ రూపొందిస్తాం



జెండా ఎగురవేస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: కార్మిక వర్గం, రైతాంగం, పేదల కోసం నిర్వహించిన పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు ఉద్యమ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని సీపీఎం మండల కార్యదర్శి కోడం రమణ అన్నారు. మండలకేంద్రంలోని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ భవనంలో ఆదివారం సీపీఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రమణ మాట్లాడుతూ సీపీఎం మహాసభలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. సీనియర్ నాయకుడు కుడిక్యాల కనకయ్య, సీపీఎం పార్టీ మండల నాయకులు శ్రీరాముల రమేశ్ చంద్ర, గోవిందు లక్ష్మణ్, అన్నల్దాస్ గంగాధర్, శంకర్, రవీందర్, నర్సయ్య, రవి, సదానందం, తదితరులున్నారు.

సర్వేకు సహకరించాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల ప్రజలు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలకేంద్రంలో ఆది వారం ఆయన మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేపై ప్రజలు అపోహ పడవద్దన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు తొలగిస్తారనే ప్రచారం నమ్మవద్దన్నారు. కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరా రు. సమావేశంలో నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, లింగంగౌడ్, గౌస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరులేవి ?

- మా నీటిలో వరదవెల్లి గుట్టపై దత్తాత్రేయ ఆలయం
- పౌర్ణమి, గురు, ఆదివారాల్లో భక్తుల రాక
- ప్రభుత్వంపైనే ఆలయ కమిటీ ఆశలు



వరదవెల్లి గుట్టపై దత్తాత్రేయస్వామి ఆలయం

బోయినపల్లి: మండలంలోని మధ్యమానేరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో వరదవెల్లి గుట్టపై స్వయంభూగా ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయానికి సరైన ఆదాయ వనరులు లేవు. దీంతో ఆలయ అభివృద్ధికి ఇబ్బందిగా మారిందని భక్తులు వాపోతున్నారు. ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.10.60 లక్షల అంచనాలతో రూపొందించిన బోటును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల ప్రారంభించారు.

నీటి మధ్యలో కనువిందు

ఆలయం చుట్టూ చేరిన మా నీటి మధ్యలో ఆలయం చూపురులను కనువిందు చేస్తోంది. నీటిలో బోటుపై ఆలయానికి చేరుకోవడం సంతోషంగా ఉంటుంది. బోటు నడపడానికి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ కాకినాడ పోర్టు ఆమోదించిన లైసెన్స్ కలిగిన డ్రైవర్ కావాలని అంటున్నారు. నీటిలో బోటు నిలిపేందుకు ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. బోటు నడపాలంటే ప్రైవేట్ డ్రైవర్‌కు రోజూ రూ.1500 చెల్లించాలని భక్తులు తెలిపారు.

భక్తుల చందాలతోనే జయంతి ఉత్సవాలు

గురు దత్తాత్రేయస్వామి ఆలయానికి పెద్దగా ఆదాయ వనరులు లేవు. భక్తులు ఇచ్చే చందాలతోనే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏటా డిసెంబర్ నెలలో జయంతి ఉత్సవాలు జరుగుతాయి. ఉత్సవాల సమయంలో ఆలయానికి వెళ్లేందుకు గతంలో ప్రభుత్వం టూరిజం శాఖ ఆధ్వర్యంలో బోటు సౌకర్యం కల్పించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు, మహారాష్ట్ర, కర్ణాటక, ముంబై ప్రాంతాలనుంచి భక్తులు పెద్ద మొత్తంలో వస్తారు. ఆలయంలో బోటు నిర్వహణతో పాటు ఇతర అభివృద్ధి పనులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయాలని భక్తులు కోరుతున్నారు.

మంత్రి ఆదేశాలతో వంతెన సర్వే

గతేడాది డిసెంబర్‌లో జయంతి ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరుకాగా వంతెన నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని భక్తులు విజ్ఞప్తి చేశారు. వంతెన నిర్మాణం విషయమై సర్వే చేపట్టాలని మిడ్‌మానేరు ఇంజినీరింగ్ అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. దీంతో అధికారులు సర్వేచేసి డిజైన్ కోసం సీఈ సీడీవో కార్యాలయానికి పంపినట్లు పేర్కొంటున్నారు.

వంతెన కోసం విన్నవించాం



దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లేందుకు శాశ్వత పరిష్కారం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యంకు వినతిపత్రం ఇచ్చాం. మంత్రి స్పందించి వంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని ఇరిగేషన్ శాఖను ఆదేశించారు. వారు వంతెన డిజైన్‌కోసం పై అధికారులకు నివేదిక ఇచ్చారు.

–కూస రవీందర్, కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: మాజీ సీఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచారని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం, మాజీ మంత్రి కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ కుటుంబాన్ని విమర్శిస్తే సహించబోమన్నారు. బీఆర్‌ఎస్‌వీ నాయకులు అనిల్‌గౌడ్, తిరుపతి, సాయి, వెంకటేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో శనివారం అప్పుల బాధతో బైరి అమర్, స్రవంతి ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాగుల సత్యనారాయణగౌడ్ ఆదివారం పరామర్శించారు. వెంకంపేటలోని మృతుడి ఇంటికి వెళ్లి పిల్లలు లహరి, శ్రీవల్లి, దీక్షిత్ నాథ్‌ను పరామర్శించారు. రూ. 10వేలు ఆర్థికసాయంగా అందించారు. ఇక్కడ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు మ్యాన ప్రసాద్, యెల్లె లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

బియ్యం వితరణ

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన మాదాసు దాసు మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీజేపీ మండల, జిల్లా నాయకులు పరా మర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్కార్ బాలాజీ, మండల ఉపాధ్యక్షుడు నందగిరి నారాయణ, మండల శక్తి కేంద్రం ఇన్‌చార్జి దుర్గ తిరుపతి, నాయకులు, తదితరులున్నారు. నిమ్మపల్లికి చెందిన ఇద్దగిరి చిన్న మల్లయ్య మృతిచెందగా 50 కేజీల బియ్యాన్ని మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు వంగపెల్లి పర్శరాములు, రాము, దేవరాజు, ఇద్దగిరి బాలకిషన్, దుంపెటి శ్రీకాంత్, భూమలింగం, పుట్టయ్య తదితరులు అందజేశారు.

ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి, రాగట్లపల్లి గ్రామ శివారులో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడిపిన ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని పది ద్విచక్రవాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ.. వాహనదారులు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తనిఖీల్లో ఏఎస్సై కిషన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

చీకట్లోనే అంత్యక్రియలు

సిరిసిల్లఅర్బన్: మున్సిపల్ పరిధిలోని రగుడులో ఓ వ్యక్తి చనిపోగా చీకట్లోనే దహన సంస్కారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు తెలిపారు. రగుడులో మాస శంకర్ అనేవ్యక్తి మృతిచెందగా గ్రామం నుంచి శ్మశానవాటిక వరకు వరకు వీధిలైట్లు లేవన్నారు. చీకట్లోనే మొబైల్ టార్చ్‌లతో దహన సంస్కారాలు నిర్వహించినట్లు మృతుడి బంధువులు, స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. వీధి దీపాలు వెలగడం లేదని పలుసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.

నృసింహుడి సన్నిధిలో ఏఎస్పీ పూజలు



ధర్మపురి దేవస్థానంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మినృసింహస్వామి సన్నిధిలో ఆదివారం వేములవాడ అసిస్టెంట్ ఆఫ్ సూపరింటెండెంట్ పోలీస్ శేషాద్రిరెడ్డి స్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం ఆధ్వర్యంలో సాంప్రదాయంగా స్వాగతం పలికారు. సీనియర్ అసిస్టెంట్ అలువాలు శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, చిత్ర పటం, ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ఎస్సై మహేశ్, ఆలయ అర్చకులు నంబి శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్దుబాటులో పొరపాట్లు సరిదిద్దాలి

సిరిసిల్లటౌన్: జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ కోరారు. సిరిసిల్లలో ఆదివారం జరిగిన టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఉమ్మడి సర్వీసు నిబంధనల సమస్య పరిష్కరించాలని, నిర్ణీత సమయంలోనే పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. నాయకులు ఆదోని మహేందర్‌రెడ్డి, దోర్నాల భూపాల్‌రెడ్డి, దుమాల రమానాథ్‌రెడ్డి, గుజ్జునేని వేణుగోపాల్ రావు, పురం వాసుదేవరావు, వికృతి అంజయ్య, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యమయంగా పెద్ద చెరువు

- చెరువులో కలుస్తున్న మురుగునీరు
- కలుషితనీటితో మృత్యువాత పడుతున్న చేపలు
- పట్టించుకోని అధికారులు



కలుషితమయంగా ముస్తాబాద్ పెద్దచెరువు

ముస్తాబాద్ మండలకేంద్రంలోని పెద్ద చెరువు కాలుష్యయమంగా మారింది. ఒకప్పుడు తాగునీరు, స్నానాలకు ఉపయోగపడిన పెద్ద చెరువు నేడు దుర్గంధం, నీటి కలుషితమయంగా మారింది. ఆరేళ్లుగా నీటితో కళకళలాడుతున్న చెరువు కింద ఆయకట్టు సస్యశ్యామలం అవుతుండగా, చెరువు కాలుష్యంతో మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. చేపలు, ఇతర జలచరాలు నీటి కాలుష్యానికి మృత్యువాతరపడుతున్నాయి.

చెరువు కింద 450 ఎకరాల ఆయకట్టు

ముస్తాబాద్ పెద్ద చెరువును నిజాం కాలంలోనే నిర్మించారు. వందేళ్లకు పైగా మంచినీరు, సాగునీటిని అందించిన పెద్ద చెరువు సామర్థ్యం 0.5 టీఎంసీలు. దీని కింద 450 ఎకరాల ఆయకట్టు ఉంది. ముస్తాబాద్, పోతుగల్, తెర్లుమద్ది గ్రామాలకు భూగర్భజలాలు అందుతాయి. అయితే పట్టణానికి ఆనుకునే పెద్ద చెరువు ఉంది. హనుమాన్ నగర్, పల్లెమీద, మార్కండేయ వీధి, వేంకటేశ్వరస్వామి వీధి ఏరియాల నుంచి మురుగునీటి కాలువలు నేరుగా పెద్ద చెరువులో కలిపారు. పాలకేంద్రం మీదుగా మరో మురుగుకాలువ కట్ట వద్దనే చెరువులోకి కలుస్తోంది. సిరిసిల్ల నియోజకవర్గంలోనే విస్తీర్ణంలో అతి పెద్ద చెరువుగా ముస్తాబాద్‌కు పేరుంది. పాలకేంద్రం వద్ద నుంచి వచ్చే మురుగుకాల్వకు కేవలం 20 మీటర్ల డ్రైనేజీ నిర్మిస్తే, చెరువులోకి మురుగు చేరకుండా ఉంటుంది. చెరువు కట్ట కింది నుంచి ఒక మురుగుకాల్వ వెళ్తుండగా పైనే మరో మురుగు కాలువ వెళ్తుంది.

మత్స్యకారులు, రైతుల ఆవేదన

కాలుష్య కాసారంగా మారిన పెద్ద చెరువులోని నీరు దుర్గంధం వెదజల్లడంతో మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. వేసవిలో కాలుష్యానికి ఏటా చేపలు చనిపోతున్నాయి. వీటితోపాటు రొయ్యలు, తాబేళ్లు, వివిధ రకాల పక్షులు మృత్యువాతపడుతున్నాయి. చెరువులోకి దిగి చేపల పట్టడం లేదు. మరోవైపు రైతులు చెరువు నీరు ఉపయోగించుకునే పరిస్థితి లేదు. దోమలు, పురుగులతో ఎస్సీ కాలనీవాసులు రోగాలబారిన పడుతున్నారు.

దుర్వాసన వస్తోంది



ముస్తాబాద్ పెద్ద చెరువులోకి మురుగుకాలువ నీరు వెళ్తుంది. దీంతో నీరంతా కలుషితమై దుర్వాసన వస్తోంది. దోమలు వృద్ధి చెందుతున్నాయి. చేపలు మృత్యువాతపడుతున్నాయి. మోరీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలి.

– అన్వర్, ముస్తాబాద్

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



ముస్తాబాద్ పెద్ద చెరువులోకి మురుగుకాలువల్లోని నీరు కలువకుండా చర్యలు తీసుకోవాలని గతంలో పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నీటి కాలుష్యంతో రైతులు, మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారు.

– రవికుమార్, డీఈఈ, ఇరిగేషన్

ప్రతిపాదనలు పంపిస్తాం



పెద్ద చెరువులోకి మురుగునీరు వెళ్లకుండా గతంలో ఎన్నో ప్రయత్నాలు చేశాం. చెరువులోకి మురుగుకాలువలను గతంలోనే నిర్మించారు. ఏఈతో చర్చించి, డైవర్షన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం

– రమేశ్, పంచాయతీ కార్యదర్శి, ముస్తాబాద్



బోయినపల్లి: మండలంలోని మాన్వాడ నుంచి మల్లాపూర్ వెళ్లే రోడ్డు పలుచోట్ల కంకర తేలి అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు రాకపోకలు ఇబ్బంది పడుతున్నారు. పలుచోట్ల రోడ్డు మధ్యలో కయ్యలా కంకరతేలి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే అధికారులు మరమ్మతులు చేపట్టాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శాంతయ్య, ఆర్‌అండ్‌బీ డీఈఈ, వేములవాడ, సెల్ నంబర్. 9440818424

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఇల్లంతకుంట : మండలంలోని గాలిపెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2011–2012లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని రోజంతా సందడిగా గడిపారు. విద్యార్థులకు రూ.10వేల విలువైన టై, బెల్టులను వ్యాయామ ఉపాధ్యాయుడు సానబాబుకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి , బిగుల్ల రాజయ్య, బాలయ్య, బద్దం రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే

ముస్తాబాద్: మండలంలో ఆదివారం రెండోరోజు కుటుంబ సర్వే కొనసాగింది. ప్రత్యేకాధికారి లత, తహసీల్దార్ సురేశ్, ఎంపీడీఓ బీరయ్య పర్యవేక్షణలో సర్వేను పరిశీలించారు. ఆధార్‌నెంబర్, ఆస్తుల వివరాలను వెల్లడించడంలో ప్రజలు ఆసక్తి చూపడం లేదని ఎన్యూమరేటర్లు పేర్కొన్నారు. ఆస్తులు, వ్యక్తిగత వివరాల నమోదులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఒక్కో ఇంటికి కనీసం 30 నిమిషాలకు పైగా సమయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను సర్వే నోడల్ ఆఫీసర్ క్రాంతికుమార్, తహసీల్దార్ శ్రీలత ఎంపీవో సుధాకర్, ఎంపీఎస్‌వో గణేశ్ పరిశీలించారు. అనంతరం ఎన్యూమరేటర్లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో గిర్దావర్ నవీన్ తదితరులున్నారు.



రుద్రంగి: సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

తంగళ్లపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే మండలంలో ఆదివారం కూడా కొనసాగింది. సెలవుదినం అయినా అధికారుల ఆదేశాలతో ఎన్యూమరేటర్లు గ్రామాలకు వెళ్లి ఇంటింటి సర్వే నిర్వహించారు. మండలంలోని 30 గ్రామాలను 127 బ్లాకులుగా విభజించారు. కాగా ఆదివారం 858 ఇళ్లలో సర్వే నిర్వహించి వారి నుంచి వివరాలు సేకరించారు.

చాయ్‌వాలాగా విద్యార్థులు

- ఆలస్యంగా వెలుగుచూసిన సంఘటన



టీ పోస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థులే చాయ్‌వాలాగా మారారు. దుమాల గురుకుల పాఠశాలలో గురువారం నుంచి శనివారం వరకు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్రంలో పలు గురుకులాలకు చెందిన 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆ క్రీడాకారులతో వచ్చిన గురుకులాల సిబ్బంది స్థానిక గురుకుల విద్యార్థులతోనే చాయి, కాఫీలు తెప్పించుకున్నారు. అంతేకాకుండా మైదానంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సైతం విద్యార్థులతోనే తీసివేయించినట్లు తెలిసింది. ఈ విషయమై దుమాల గురుకులం ప్రిన్సిపాల్ మన్‌జీత్‌ను ×సాక్షి× వివరణ కోరగా.. విద్యార్థులతో పని చేయించలేదని, వలంటీర్ల సేవలు వినియోగించుకున్నామని తెలిపారు.

కార్యవర్గం ఎన్నిక



బోయినపల్లి: బోయినపల్లి గ్రామ కురుమ యువజన సంఘం కార్యవర్గం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా గుంటి శేఖర్, గౌరవ అధ్యక్షుడిగా గుంటి మహిపాల్, ఉపాధ్యక్షుడిగా సంబ శ్రీనివాస్, కోశాధికారిగా ఈర రాజు, సంయుక్త కార్యదర్శిగా సంబ అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా గుంటి రాజు, రమేశ్, పర్శరాములు, జలేందర్, కోరె తిరుపతి, శ్రీకాంత్, రాకేశ్ ఎన్నికయ్యారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

సిరిసిల్లక్రైం: పట్టణంలోని బీవైనగర్‌కు చెందిన మంజుల అశోక్ (13)పెద్దూర్‌లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఈనెల 8 ఇంట్లోంచి బయటకు వెళ్లాడు. ఎంతకీ రాకపోవడంతో తెలిసిన వారు, బంధువుల ఇళ్లలో గాలించినా ఆచూకీ లభించలేదు. తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించారు. బాలుడు బోర్‌వెల్ బండిపై వీర్నపల్లి వెళ్లినట్లు గుర్తించారు. ఆదివారం రాత్రి బాలుడిని పట్టుకుని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఇల్లంతకుంట : మండలంలోని ముస్కానిపేటలో బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు . 281, 282, బూత్‌ల పరిధిలో బీజేపీ మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఇక్క మానకొండూర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి తదితరులున్నారు.